


# దళిత సాధికారత

DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

January- June, 2022 | For private circulation only | Volume - 2 Issue - 1


గుంటూరు




**శ్రీ మహ్మద్ ముస్తఫా**
శాసనసభ్యులు,
గుంటూరు తూర్పు నియోజకవర్గం

**శ్రీ డొక్కా మాణిక్యవరప్రసాద్**
ఎమ్మెల్సీ,
మాజీ మంత్రివర్యులు

# సఫాయి కార్మికుల సామాజిక భద్రత సభ్యసమాజ బాధ్యత

**సఫాయి కార్మికుల సామాజిక భద్రతకు సభ్యసమాజం బాధ్యత వహించాలని మాజీమంత్రి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. 24 ఫిబ్రవరి, 2022న గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన "రాష్ట్రస్థాయి సఫాయి కర్మచారుల సమ్మేళనం" లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సదస్సుకు సంస్థ కార్యదర్శి అల్లడి దేవకుమార్ అధ్యక్షత వహించారు.**

ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కోవిడ్ కష్టకాలంలో ఎదురొడ్డి నిలబడి తమ సేవలను సమాజానికి అందించిన సఫాయి కార్మికులకు సమాజం రుణపడి ఉందని పేర్కొన్నారు. సమాజంలో అత్యంత దుర్భరమైన పరిస్థితులలో జీవిస్తున్న సఫాయి కర్మచారుల సంక్షేమం కోసం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో సఫాయి కార్మికులది అగ్రస్థానమని, అయితే వారికి సమాజం ఇప్పటికీ సరైన గుర్తింపు, గౌరవం కల్పించడం లేదని వివరించారు. అట్టడుగు వర్గాల అభివృద్ధిలో ప్రభుత్వాలపాత్ర తగ్గుతున్న ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరూ సహకార సంఘాలను ఏర్పాటుచేసుకుని ఆర్థికంగా శక్తివంతం కావాలని పిలుపునిచ్చారు.








మరో ముఖ్య అతిథి **గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహ్మద్ ముస్తఫా** మాట్లాడుతూ అందరూ పనికిరావని పారవేసిన చెత్త నుండి సంపద సృష్టించి వేస్ట్ పిక్కర్లు దేశాభివృద్ధిలో కీలకపాత్ర నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతిఒక్క సఫాయి కార్మికుని చెంతకు నవరత్న పథకాలను తీసుకువెళ్ళి వారి జీవన భద్రతను పరిరక్షించడానికి తనవంతు కర్తవ్యాన్ని తప్పకుండా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. సఫాయి కార్మికులు అక్రమవడ్డీ వ్యాపారుల బారినపడి నలిగిపోతున్నారని, వారికి దానినుండి విముక్తి కలగజేసేందుకు స్పష్టమైన ప్రణాళికతో డిబిఆర్‌సి లాంటి సంస్థలు ముందుకువస్తే తన పూర్తి సహాయ సహకారాలను అందజేస్తానని హామీ ఇచ్చారు.

**డిప్యూటి మేయర్ వనమా బాలవజ్రబాబు** మాట్లాడుతూ నగరం పరిధిలోని ప్రతిఒక్క వేస్ట్ పిక్కర్లకు అవసరమైన ప్రభుత్వ గుర్తింపు కార్డులను, వారు తమ వృత్తులను క్షేమంగా కొనసాగించడానికి అవసరమైన రక్షణ పరికరాలను అందించే బాధ్యతను మున్సిపల్ కార్పొరేషన్ తీసుకుంటుందని అన్నారు. నగర పరిధిలో రోడ్లప్రక్కన, ఊరు చివరన, డంపింగ్ యార్డులలో గుడారాలలో నివసిస్తున్న ప్రతి ఒక్కరికి స్వంత ఇంటి కలను నిజం చేయడానికి కార్పొరేషన్ కట్టుబడి ఉందని తెలియజేశారు.

**డిబిఆర్‌సి ప్రోగ్రాం కోఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్** మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో వేస్ట్ పిక్కర్ల సంక్షేమం, అభివృద్ధి కొరకు సంస్థ చేపట్టిన కార్యక్రమాలు, దాని యొక్క ప్రభావాన్ని గురించి వివరించారు.

**జార్జ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ హెల్త్ సీనియర్ రీసెర్చర్ గరిమెళ్ల సురేఖ** మాట్లాడుతూ రాష్ట్రంలోని సఫాయి కార్మికులను ఒక వేదికపై చూడడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

అనంతరం డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్‌లలోని పిల్లలు నిర్వహించిన సందేశాత్మక సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో సభికులను ఆకర్షించాయి.

ఇంకా ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి ట్రైనింగ్ కోఆర్డినేటర్ జాన్ కెన్నడి, ఫైనాన్స్ మేనేజర్ నాగలక్ష్మి, ఎమ్ఐఎస్ కో-ఆర్డినేటర్ జి. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా భారతరత్న డా॥ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. *

# అత్యాచారాలను అరికట్టడంలో దళితులకు అండగా ఎస్సీ కమీషన్

మారుమూడి విక్టర్ ప్రసాద్, ఛైర్‌పర్సన్, రాష్ట్ర ఎస్సీ కమీషన్




**దళితులపై అత్యాచారాలను అరికట్టడానికి ఎస్సీ కమీషన్ శక్తివంచన లేకుండా పోరాడుతుందని రాష్ట్ర ఎస్సీ కమీషన్ ఛైర్‌పర్సన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. మార్చి 12, 2022న గుంటూరులోని జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో దళిత గిరిజన బడ్జెట్‌వాచ్, దళిత ప్రజాసంఘాల ఐక్యవేదిక సంయుక్తంగా దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలపై నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజాసమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.**

ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం క్రింద నమోదవుతున్న కేసులను పరిశీలిస్తే వారికి జరుగుతున్న అన్యాయంలో పోలీసుల పాత్ర ఉండడం బాధాకరమన్నారు. దళితుల ధన, మాన, ప్రాణాలను హరిస్తున్న ఆధిపత్య కులాలవారు దళితుల స్మశానభూములను సైతం ఆక్రమించుకోవడం సహించలేని విషయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల కేసులలోని నిందితులను వెంటనే అరెస్టు చేయకుండా సి.ఆర్.పి.సి. 41–ఎ క్రింద నోటీసులు ఇచ్చి చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఈ అంశాన్ని జాతీయ ఎస్సీ కమీషన్ దృష్టికి కూడా తీసుకువెళ్ళేందుకు తాము కృషి చేశామని, అదేవిధంగా క్షేత్రస్థాయిలో దళితులు ఎదుర్కొంటున్న అణచివేతను నిర్మూలించేందుకు దళితులకు న్యాయం చేకూర్చేందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

సమావేశంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని సభాముఖంగా తెలియజేసి వినతిపత్రాలను ఎస్సీ కమీషన్ ఛైర్‌పర్సన్‌కు అందజేశారు.

దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడిదేవకుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సభ్యులు చంద్రనాయక్, భూపతి సునీల్‌కుమార్‌లు సమన్వయం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు కె. బసవరావు, పుల్లారావు, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయకుమార్, మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్‌కుమార్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి టి. కృష్ణమోహన్, డిబిఎస్‌యు రాష్ట్రప్రధాన కార్యదర్శి పి. చిట్టిబాబు తదితరులు పాల్గొన్ని ప్రసంగించారు. *

# ఎస్సీ, ఎస్టీల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక పథకాలు రూపొందించాలి

- ప్రొ. ఎం.డి. బావయ్య

**అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి సాధనలో భాగంగా వారి అవసరాలకనుగుణంగా ప్రభుత్వం ప్రత్యేక పథకాలను రూపొందించి వాటి అమలు కోసం సబ్‌ప్లాన్ బడ్జెట్‌లో నిధులను కేటాయించాలని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ ఎం.డి.బావయ్య కోరారు.**

సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై గుంటూరు అరండల్‌పేట లోని హోటల్ రాయల్‌పార్క్ నందు ఫిబ్రవరి 10, 2022న నిర్వహించిన రాష్ట్రస్థాయి రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ సబ్‌ప్లాన్ నిధులు పొందుతున్న ప్రభుత్వ శాఖలు ఎస్సీ ఎస్టీ వర్గాలు ఇతరులతో పాటు సమానంగా అభివృద్ధి సాధించేందుకు అవసరమైన కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని కోరారు. సబ్‌ప్లాన్ చట్టానికి విధించిన 10 సంllల కాలపరిమితి 2013 ముగియనున్న నేపథ్యంలో సబ్‌ప్లాన్ చట్టం కాలపరిమితిని పూర్తిగా ఎత్తివేయాలని అభిప్రాయపడ్డారు.

దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడిదేవకుమార్ మాట్లాడుతూ గత ఏడేళ్ళ కాలంలో సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై ప్రభుత్వం సామాజిక తనిఖీ నిర్వహించి ఆ నివేదికపై అసెంబ్లీలో చర్చించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ బాలికలకు డిగ్రీ విద్యనభ్యసించేందుకు ప్రత్యేక గురుకుల కళాశాలలు ఏర్పాటుచేసేందుకు చొరవచూపించి నిధులు కేటాయించాలని కోరారు. సఫాయి కార్మికులు, వేస్ట్‌పిక్కర్లు, ట్రాన్స్‌జెండర్స్, హెచ్‌ఐవి బాధితుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నిలిచిపోయిన ఎన్ఎస్‌సిఎఫ్‌డిసి, ఎన్ఎస్‌కెడిసి, ఎన్ఎస్‌టిడిసి పథకాలను పునరుద్ధరించేలా ప్రభుత్వం దృష్టిసారించాలని కోరారు.

కార్యక్రమంలో సహాయ ప్రొ. డాllమునుస్వామి, ఎస్ఎస్‌డిహెచ్‌ఆర్ రాష్ట్ర కన్వీనర్ పి. చిట్టిబాబు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల జేఏసి రాష్ట్ర నాయకులు చుక్కా నాగభూషణం, టి. అశోక్, వ్యవసాయ వృత్తిదారుల సంఘం కార్యదర్శి జి.బాలు, డిబిఆర్‌సి ప్రతినిధులు జామి రమాదేవి (కృష్ణా), శింగవరపు జ్యోతి (పశ్చిమ గోదావరి), దార్ల కోటేశ్వరరావు (ప్రకాశం), మల్లెల చిన్నప్ప (పల్నాడు) తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు, ఇతర ఎన్జీవో ప్రతినిధులు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని బలపరచేందుకు అవసరమైన కార్యక్రమాలను గూర్చిన ప్రతిపాదనలపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. *






# రైతుల ఆదాయాభివృద్ధికి రైతు ఉత్పత్తిదారుల సంఘాలు తోడ్పడతాయి

**- డా. ఎన్.వి.పి.ఎస్. దుర్గా ప్రసాద్,** ప్రోగ్రాం కోఆర్డినేటర్, కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి, ప్రకాశం జిల్లా

**వ్యవసాయాధారిత కుటుంబాలకు చెందిన చిన్న సన్నకారు రైతులంతా రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా ఏర్పడడం ద్వారా తాము పండించిన పంటలకు మార్కెట్ సౌకర్యంతోపాటుగా గిట్టుబాటు ధరలను పొందే అవకాశాలున్నాయని ప్రకాశంజిల్లా దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్ వివరించారు.**

మార్చి 4, 2022న ప్రకాశంజిల్లా దర్శి కెవికె సమావేశ మందిరంలో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు ఉత్పత్తిదారుల సంఘాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రైతుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా వ్యవసాయాన్ని అభివృద్ధిచేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని దుర్గాప్రసాద్ కోరారు.

శాస్త్రవేత్త ఎం.జాహ్నవి మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతులను అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని తెలియజేశారు. శాస్త్రవేత్త ఎమ్. లావణ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి అనుబంధంగా ఉన్న పశు సంపదలో మేలు జాతి పశువులు (కోళ్ళు, మేకలు, గొర్రెలు, గేదెలు) అదనపు ఆదాయ వనరులుగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

కార్యక్రమంలో డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి అల్లడిదేవకుమార్, డిబిఆర్‌సి ప్రతినిధులు నాగమణి, ఎమ్. ఆదినారాయణ, రైతు ఉత్పత్తి సంఘం ఛైర్మన్‌లు మేకల ఆదినారాయణ, జొన్నలగడ్డ సాల్మన్ మరియు వివిధ మండలాలకు చెందిన 46 మంది రైతులు పాల్గొన్నారు. డిబిఆర్‌సి ప్రకాశంజిల్లా కోఆర్డినేటర్ దార్లకోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. *



రైతు ఉత్పత్తిదారుల సంఘం సమావేశంలో పాల్గొన్న వివిధ మండలాలకు చెందిన రైతులు




# ఎస్సీ ఎస్టీల ఆర్థికాభివృద్ధిలో స్వయం సహాయక సంఘాల పాత్రపై అవగాహనా కార్యక్రమాలు

**మహిళలను ఆర్థిక అభివృద్ధివైపు ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం రూపొందించిన స్వయం సహాయక సంఘాలను ఎస్సీ ఎస్టీ కుటుంబాలు తమ అభివృద్ధి సాధనాలుగా సమర్ధవంతంగా ఎలా వినియోగించుకోవాలో తెలియజేసే ఉద్దేశ్యంతో "ఎస్సీ ఎస్టీ స్వయం సహాయక సంఘాలు- అభివృద్ధికి గల అవకాశాలు" అనే అంశంతో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రకాశం, కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిలాల్లోని 15 మండలాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించారు.**



ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుండి స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు అందిస్తున్న ఉన్నతి, ఆసరా పథకాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘంలోని సభ్యులకు లఘు పరిశ్రల ఏర్పాటుకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వినియోగించుకుని మహిళలు ఆర్థిక అభి వృద్ధివైపు పయనించాలని వివరించడం జరిగింది.

ప్రకృతి వ్యవసాయం చేయాలనుకునే మహిళలకు సబ్సిడీతో కూడిన









రుణాలను ప్రభుత్వం అందిస్తుందని తెలియజేసి మహిళలు స్వయం ఉపాధివైపు ముందుకు సాగాలని వివరించారు. అదేవిధంగా దళిత, గిరిజన మహిళలు ప్రభుత్వ పథకాల వినియోగంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను, వాటి పరిష్కార మార్గాలను గురించి చర్చించారు.

**గుంటూరు, కృష్ణా, ప్రకాశం మరియు పశ్చిమగోదావరి జిల్లాలలో జిల్లా కోఆర్డినేటర్లు, కమ్యూనిటీ మొబిలైజర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి సదస్సులలో సి.సి.లు, మండల సమాఖ్య అధికారులు, ఎ.పి.ఎమ్.లు, సి.ఎ.లు, డి.పి.ఎమ్.లు, వెలుగు అధికారులు, గ్రామ సర్పంచ్‌లు మరియు దాదాపు 550 మంది మహిళలు పాల్గొన్నారు.** *



పల్నాడు జిల్లా








# సబ్‌ప్లాన్ నిధుల ద్వారా అమలుచేస్తున్న ప్రతి పథకం క్షేత్రస్థాయిలో దళిత, గిరిజనులకు చేరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- **అల్లడి దేవకుమార్,** డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి

గుంటూరు, కృష్ణా, ప్రకాశం మరియు పశ్చిమగోదారి జిల్లాలలో సబ్‌ప్లాన్ చట్టం, బడ్జెట్ కేటాయింపులు మరియు సంక్షేమ అభివృద్ధి పథకాలు అనే అంశంపై దళిత గిరిజన సంఘ నాయకులకు, ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ దళిత గిరిజనుల అభివృద్ధికై శ్రమిస్తున్న ప్రతి కార్యకర్త ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని దళిత గిరిజనుల హక్కుల పరిరక్షణకై కృషి చేయాలని అన్నారు. ఎస్సీ ఎస్టీలకు సమాజంలో ఇతర వర్గాలకు గల వ్యత్యాసాన్ని తగ్గించే లక్ష్యంతో 2013లో తీసుకువచ్చిన సబ్‌ప్లాన్ చట్టంపై ప్రతిఒక్కరూ సరైన అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. 4 జిల్లాల్లో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమాల్లో సుమారు 230 మంది పాల్గొన్నారు.




విజయవాడ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్ నందు నిర్వహించిన శిక్షణలో మాట్లాడుతున్న డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్, పాల్గొన్న ప్రతినిధులు

## దళిత గిరిజన సంఘ నాయకులు, ప్రతినిధులకు శిక్షణా కార్యక్రమము




శిక్షణా కార్యక్రమాలలో పాల్గొన్న దళిత గిరిజన సంఘ నాయకులు, ప్రతినిధులు




ఒంగోలు మల్లయ్యలింగం భవన్‌లో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న సిడబ్ల్యుసి ఛైర్‌పర్సన్ వేము రామాంజనేయులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నాగమల్లి, ఎపి గిరిజన యానాది సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగా శ్రీనివాసరావు, వైఎస్సార్ క్రాంతి పథం ప్రాజెక్టు మేనేజర్లు డేవిడ్, యు. సుబ్బారావు, దార్ల కోటేశ్వరరావు తదితరులు




ఏలూరు సిఐటియు భవన్ నందు నిర్వహించిన శిక్షణలో పాల్గొన్న దళిత హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.మణిసింగ్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సభ్యులు మేతర అజయ్‌బాబు, డిబిఆర్‌సి ప్రతినిధులు ఎస్.జ్యోతి, జాన్ కెన్నడి తదితరులు




గుంటూరు లోని ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ భవన్ నందు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ గుంటూరు జిల్లా అధ్యక్షులు చంద్రనాయక్, మేరాజగత్ హనుమంతు నాయక్ , మల్లెల చిన్నప్ప, కాసా ప్రతినిధి జాలాది ఏసుపాదం తదితరులు

# ఎస్.సి., ఎస్.టి. రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు

సత్తెనపల్లి




**ఎస్సీ, ఎస్టీ. రైతులు, కౌలు రైతులు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను పొందాలంటే పండించిన పంటలకు ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని అగ్రికల్చర్ అసిస్టెంట్ షేక్ చాందిని వివరించారు.** సత్తెనపల్లి మండలంలోని బట్లూరు గ్రామంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఎస్.సి., ఎస్.టి. రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి డిబిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షత వహించారు. చిన్నప్ప మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులకు "ప్రకృతి వ్యవసాయం" చేయడానికి ముందుకు వస్తే 10 వేల సబ్సిడీతో 50 వేల రూపాయల రుణం ప్రభుత్వం ఇస్తుందని, దీనిని సూక్ష్మ రుణ ప్రణాళిక ప్రకారం మంజూరు చేస్తారని, ఇది కౌలు రైతులకు కూడా వర్తిస్తోందని తెలియజేశారు. ఎస్.సి. కార్పొరేషన్ నోడల్ ఏ జెన్సీగా ఉందని జనవరి నెలలో 9 వేల మంది రైతులకు, ఫిబ్రవరిలో 31 వేల మందికి మొత్తం 40 వేల మంది రైతులకు పండించిన పంటలు, రవాణా, మార్కెటింగ్ సదుపాయం కోసం ట్రాలీ ఆటోలు ఇస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.జె.ఎస్.పి. స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షులు నందిగామ నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, బాబూరావు, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు. *

---

# ప్రభుత్వ పథకాలపై ఎస్సీ, ఎస్టీ రైతులకు అవగాహన సదస్సు

ముప్పాళ్ళ




**మండల పరిధిలోని లంకెలకూరపాడు గ్రామంలో సోమవారం ప్రభుత్వ పథకాలపై ఎస్సీ, ఎస్టీ రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు.**

ఈ కార్యక్రమానికి డిబిఆర్‌సి కోఆర్డినేటర్ మేదే వెంకటరమణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచరల్ ఫార్మింగ్ ఐసిఆర్పిలు రజని, ఉమాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రజనీ మాట్లాడుతూ లంకెలకూరపాడు నార్నెపాడు గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు సహజంగా కషాయాలు తయారుచేయడం, వాటిని వాడేవిధానం గురించి తెలియజేశారు. మేదే వెంకటరమణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న, చేసుకోవాలనుకుంటున్న ఎస్సి, ఎస్టి రైతులకు ప్రభుత్వం ప్రకృతి రుణం క్రింద రూ. 50 వేల వరకు రుణం మంజూరు చేస్తుందని, రూ. 10 వేల వరకు రాయితీ కూడా ఇస్తుందని ఎస్సి ఎస్టి రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందని తెలిపారు. అదేవిధంగా ఇందులో భాగంగా స్వయం సహాయక గ్రూపుల్లో ఉన్న మహిళలకు ఉన్నతి, శ్రీనిధిలోను కూడా రుణం తీసుకోవడానికి అవకాశం ఉందని, వివోఏ ద్వారా అప్లికేషన్ పెట్టుకోవచ్చని గ్రూపులో లేకుండా కూడా ఎవరైనా ప్రకృతి వ్యవసాయం చేస్తామని ముందుకువస్తే వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, వివోఏ రాఘవరెడ్డి గ్రామ వాలంటీర్ రాధా పాల్గొన్నారు. *

# ఎస్సీ, ఎస్టీ రైతులు వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- జెడ్. శ్రీధర్, ఏ.వో.

ప్రకాశం జిల్లా




**ఎస్సీ, ఎస్టీ రైతులందరూ** రైతు భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఎస్సీ, ఎస్టీ రైతు కూడా తాము పండించిన పంటను ఈ-పంటలో నమోదు చేయించుకోవాలని, తద్వారా ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే నష్టాల ను ఈ-క్రాప్‌లో నమోదు చేయించుకుంటే పంట నష్టపరిహారం పొందచ్చని, అలాగే పంటల బీమా, రైతుభరోసా కేంద్రాలలో ధాన్యం అమ్ముకొనుట తదితర అవకాశాలను వినియోగించుకోవచ్చని, కౌలు రైతులు (సీసీఆర్సీ) కార్డ్స్ తీసుకుని రైతు భరోసా నగదు కూడా పొందచ్చని తెలియజేశారు.

రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు పొందవచ్చును. పంట సాగుచేసిన ప్రతి ఎస్సీ రైతు కూడా సీజన్ (ఖరీఫ్, రబీ) లలో నమోదు చేయించుకోవాలని ముండ్లమూరు మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీధర్ తెలియజేశారు. ప్రకాశం జిల్లా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ముండ్లమూరు మండలం వేంపాడు గ్రామంలో ప్రభుత్వ పథకాలపై ఎస్సీ ఎస్టీ రైతులకు మండల స్థాయిలో అవగాహన సదస్సును నిర్వహించుట జరిగింది. ఈ సదస్సు డిబిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయాలనుకునే ప్రతి ఎస్సీ ఎస్టీ రైతులకూ సూక్ష్మ రుణ ప్రణాళిక ప్రకారం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ. 50 వేల వరకు రుణం మంజూరు చేస్తుందని, రూ. 10 వేల వరకు రాయితీ ఇస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఎస్సీ ఎస్టీ రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్ళించేందుకు ప్రణాళికలు తయారు చేస్తుందని, రైతు కుటుంబాల్లోని మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇస్తున్నారని, కావున ప్రతి ఒక్క రైతు కూడా ఈ పథకం సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో భీమవరం గ్రామ ప్రాదేశిక సభ్యుడు కీర్తిపాటి పూర్ణచంద్రరావు, ఉన్నదాగండి బెంజిమన్, గోపనబోయిన వెంకటరావు, ఆవులూరు సుబ్బయ్య, రమేష్, గండి సురేష్, వివిధ గ్రామాల నుండి వచ్చిన ఎస్సీ ఎస్టీ రైతులు పాల్గొన్నారు. *

# దళిత ఆదివాసీ మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

ప్రకాశం

**బాబురావు**, పి.డి., వైఎస్ఆర్ క్రాంతిపథం



**అక్షరం, ఆరోగ్యం మరియు ఆర్థిక అభివృద్ధి సాధించిన నాడు దళిత ఆదివాసీల మహిళా సాధికారత సాధ్యపడుతుందని ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ క్రాంతిపథం ప్రాజెక్ట్ డైరక్టర్ బాబురావు ఉద్ఘాటించారు.** ఒంగోలు రైల్‌పేట లోని సెనెర్డ్ కార్యాలయంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో దళిత ఆదివాసీల మహిళా సాధికారత సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు డిబిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. దార్ల బాబురావు మాట్లాడుతూ మహిళలు ఉన్నత స్థితి నుంచి ఉన్నతమైన స్థాయికి రావడానికి చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని, వాటిద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తారని ఆయన అన్నారు. యు. సుబ్బారావు, డి.పి.ఎమ్., ఐబి, మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మహిళలు రాజ్యాంగ హక్కుల ద్వారా కేజీ నుంచి పీజీ వరకు విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం నుండి వచ్చే అమ్మఒడి, విద్యా కానుక లాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయంపై జిల్లా కోఆర్డినేటర్ వి. సుభాషిణి మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతుల ద్వారా పంట మార్పిడి చేయాలని, భూసార పరీక్షలు చేయించుకుని పంటలు వేయడం వలన అధిక దిగుబడులు వస్తాయని, జీవామృతం, పంచామృతం

తయారుచేసుకుని మీ పంట పొలాలలో పిచికారి చేయించుకోవాలని, ఆవుపేడ, ఎరువులు, వేపచెక్క, తంగేడు, చక్క గానుగ లాంటి కషాయాలను వాడడం వలన మనకు అధిక దిగుబడులు రావడమే కాకుండా ఆరోగ్యానికి మేలు చేస్తాయని, ఆ దిశగా ఎస్సీ, ఎస్టీ రైతుల ందరూ ఆలోచించాలని తెలియజేశారు. పి. డేవిడ్, డి.పి.ఎమ్., నాన్‌ఫామ్, మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మహిళల సాధికారత కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా జీవనోపాధుల అభివృద్ధి కొరకు అనేక రకాల పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని, అందువల్ల ప్రతి ఒక్క దళిత ఆదివాసీ మహిళ సబ్సిడీ రూపంలో ఇస్తున్న పథకాలను గ్రామీణ స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.ప్రసాద్ మాట్లాడుతూ ఉన్నతి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు వైఎస్ఆర్ క్రాంతి పథం తోడ్పాటు అందిస్తుందని, దళిత ఆదివాసీ మహిళలు ఉన్నత స్థితి వైపు వెళ్ళుటకు అవకాశం ఉన్నదని తెలియజేశారు. కె. శ్యామ్ సునీల్ జనశిక్షణ సంస్థాన్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాట్లాడుతూ దళిత ఆదివాసీ మహిళలు నైపుణ్యాల అభివృద్ధి కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న వాటిలో మెరుగైన అంశాలను ఎంచుకుని వాటి ద్వారా లబ్ధి పొందుటకు కృషి చేయాలని తెలియజేశారు. డా॥ ఈగ శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షులు, యానాది సేవాసంఘం వారు మాట్లాడుతూ స్త్రీలకు విద్యను అందించాలనే లక్ష్యంతోనే మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారినీ ఉన్నతవిద్య వైపు దళిత గిరిజన మహిళలు దృష్టి సారించాలని ఆయన తెలియజేశారు. ఎం. ఆదినారాయణ ఒంగోలు పట్టణ డిబిఆర్‌సి కోఆర్డినేటర్ మాట్లాడుతూ దళిత ఆదివాసీ మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలను తొలిమెట్టుగా ఉపయోగించుకోవాలని సూచించారు.

డిబిఆర్‌సి మహిళా కమ్యూనిటీ మొబిలైజర్ గుంటూరు నాగమణి మాట్లాడుతూ డి.ఆర్.డి.ఎ. అందిస్తున్న ఉన్నతి పథకంలో ఉన్న అనేక అవకాశాలను ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ సదస్సుకు ప్రారంభానికి ముందుగా డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా వైఎస్ఆర్ క్రాంతిపథం ప్రాజెక్టు డైరక్టర్ బి. బాబురావు పూలమాలలు వేసి సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి 70 మంది మహిళలు పాల్గొన్నారు. *

గుంటూరు

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎస్. ఓబులనాయుడు,** సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, గుంటూరు జిల్లా

**ఎస్సీ, ఎస్టీల పిల్లలను కేజీ నుంచి పీజీ వరకు విద్యనందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం నుంచి వచ్చే అమ్మఒడి, విద్యాదీవెన, విద్యావసతి, విద్యాకానుక లాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. ఓబులనాయుడు అన్నారు.**

డిబిఆర్‌సి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావుపూలే భార్య అయిన సావిత్రిబాయిపూలే చిన్నతనంలో పెండ్లి చేసుకుని తన భర్త సహాయ సహకారాలతో చదువుకుని ఆమె మరలా స్త్రీలకు విద్యను అందించాలి అనే లక్ష్యంతో తను సొంతంగా పాఠశాలలను నిర్మించి తను టీచరుగా విద్యనందించిన గొప్ప మహనీయురాలని, ఆమె ఎన్నో అవమానాలకు గురైనప్పటికీ పట్టుదలను విడనాడకుండా స్త్రీలకు విద్యనందించుటలో ప్రధానభూమికను పోషించిన మొట్టమొదటి మహిళా టీచర్ సావిత్రిబాయిపూలే అని, ఆమెను ఆదర్శంగా తీసుకుని మహిళలు చదువుకొని విద్య, ఉపాధి, రాజకీయ రంగాలలో ఎదగడానికి ప్రయత్నం చేయాలని వివరించారు.

జిల్లా అగ్రికల్చర్ డిప్యూటి డైరక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ వ్యవసాయశాఖ ద్వారా సబ్సిడీ విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల నుండి సరఫరా చేయడం జరుగుతుందని, సన్న, చిన్నకారు రైతులకు రైతుభరోసా పథకం క్రింద రూ. 13,500 లు అందిస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ రైతులు వేసిన పంటలను ఈ-క్రాప్ నమోదు చేసుకోవడం మూలాన ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్ముకోవడానికి, కొనుక్కోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు.

కృషి విజ్ఞాన కేంద్రం పరిశోధకురాలు డా. ఎమ్. గంగాదేవి మాట్లాడుతూ ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటల మార్పిడి చేయాలని, భూసార పరీక్షలు చేయించుకుని పంటలు వేయడం మూలాన అధిక దిగుబడులు వస్తాయని, జీవామృతం, పంచామృతం తయారుచేసుకుని మీ పంటపొలాల్లో పిచికారీ చేయించుకోవాలని, ఆవుపేడ, ఎరువులు, వేపచెక్క, వేప ఆకు, తంగేడుచెక్క, గానుగ లాంటి కషాయాలను వాడడం మూలాన మనకు అధిక దిగుబడులు రావడమే కాకుండా ఆరోగ్యానికి మేలు చేస్తాయని, ఆ దిశగా రైతులందరూ ఆలోచించాలని వివరించారు.

ఈ సదస్సుకు ప్రారంభానికి ముందుగా డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి డిబిఆర్‌సి జిల్లా మహిళా నాయకులు జె. మంజుల, ఎమ్. వెంకటరమణ పూలమాలలు వేసి సదస్సును ప్రారంభించారు. *


ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం. - డా॥ బి.ఆర్.అంబేద్కర్



# మహిళా నాయకత్వ లక్షణాలపై శిక్షణ శిబిరం

సామాజికంగా, ఆర్థికంగా మరియు లింగపరంగా వివక్షతను ఎదుర్కొంటున్న దళిత, గిరిజన మహిళల్లోని నాయకత్వ లక్షణాలను గుర్తించి వారికి అవసరమైన శిక్షణలను అందజేయాలనే లక్ష్యంతో డిబిఆర్‌సి. పనిచేస్తుంది. దీనిలో భాగంగా రాష్ట్రంలో 4 జిల్లాల్లో గుర్తించిన మహిళల కోసం శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రధానంగా అంబేద్కర్ భారత రాజ్యాంగంలో మహిళలకు కల్పించిన హక్కులు, చట్టలను గురించి, నాయకత్వ లక్షణాలను గురించి, విద్యా ప్రాముఖ్యత గురించి మరియు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరించడం జరిగింది. సత్తెనపల్లి, ఏలూరు, దర్శి, విజయవాడలో నిర్వహించిన శిక్షణా శిబిరాల్లో 180 మంది క్షేత్రస్థాయి మహిళా నాయకులు పాల్గొన్నారు.



సత్తెనపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రం లో జిల్లా కోఆర్డినేటర్ ఎమ్. చిన్నప్ప, కమ్యూనిటీ మొబిలైజర్ ఎమ్. వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 30 మంది క్షేత్రస్థాయి మహిళా నాయకులు పాల్గొన్నారు.







ఏలూరు సిఐటియు హాల్ నందు జిల్లా కోఆర్డినేటర్ ఎస్. జ్యోతి, జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ జి. ఝాన్సీరాణి, సిటీ కోఆర్డినేటర్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 30 మంది క్షేత్రస్థాయి మహిళా నాయకులు పాల్గొన్నారు.



దర్శి మండల పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కోఆర్డిరేటర్ దార్ల కోటేశ్వరరావు, కమ్యూనిటీ మొబిలైజర్ జి. నాగమణి, ఒంగోలు సిటీ కోఆర్డినేటర్ ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 30 మంది క్షేత్రస్థాయి మహిళా నాయకులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా పాల్గొన్న డిబిఆర్సి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. రమణమూర్తి, డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో స్త్రీకి ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కల్పించారని స్త్రీలు విద్యావంతులుగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని, స్త్రీలు రాజ్యాంగం కల్పించిన ప్రత్యేకమైన హక్కులను ఉపయోగించుకుని శక్తివంతులుగా ఎదగాలని సూచించారు.

ట్రైనింగ్ కోఆర్డినేటర్ జి. యశోధర మాట్లాడుతూ స్త్రీలు విద్యావంతులు కావాలని విద్య ప్రాథమిక హక్కని అన్నారు. అంతేకాకుండా నాయకత్వ లక్షణాలను చొరవ, ధైర్యం, ఆత్మస్థైర్యం, భావవ్యక్తీకరణ, ఎదుటి వారిని అర్థంచేసుకోవడం వంటి అతిముఖ్యమైన లక్షాలను అలవర్చుకోవాలని అన్నారు.

**డిబిఆర్సి ఎం.ఐ.ఎస్. కోఆర్డినేటర్ కుమారి జి.వెంకట రమణ మాట్లాడుతూ మహిళలలో నాయకత్వ లక్షణాలను గుర్తించాలన్నారు. ప్రాక్టికల్‌గా ఏక్టివిటీని చిన్న గేమ్ ద్వారా చూపించడం జరిగింది.** *



# కమ్యూనిటీ లీడర్ల శిక్షణా కార్యక్రమాలు

**కమ్యూనిటిని బలపరచే విధానంలో నాయకుని యొక్క పాత్ర బహు ప్రాముఖ్యమైనది. క్షేత్రస్థాయిలో కమ్యూనిటీకి అండగా, అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధి కోసం ఆలోచిస్తూ పనిచేస్తున్న అనేకమంది సమాజంలో వివిధ స్థాయిలలో బాధ్యత తీసుకోవడానికి ముందుకు వస్తున్నారు. వీరికి అవసరమైన సమాచారం, నైపుణ్యాలు, శిక్షణలు అందజేస్తే దళిత బహుజన సమాజం మరింత ముందుకు వెళ్ళడానికి అవకాశాలు ఉన్నాయి.** దీనిని గుర్తించిన డిబిఆర్‌సి గ్రామ స్థాయిలో ఉత్సాహవంతులైన యువతీ, యువకులకు, మహిళలకు, పురుషులకు నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమాల్లో 200 మంది పాల్గొన్నారు. పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ నాయకుడు యొక్క బాధ్యత, కమ్యూనిటిని బలపరచడం, వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలని వివరించారు. సమస్యలు గుర్తించడం, వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించడం వంటి అంశాలపై వివరించారు. నాయకుడు నైపుణ్యాలను మెరుగుపరచుకునేందుకు కృషి చేయడం ద్వారా తన యొక్క కమ్యూనిటీలో తన యొక్క పాత్రను మరింత పటిష్టం చేసుకోగలడని, తద్వారా కమ్యూనిటి యొక్క అభ్యున్నతికి తోడ్పడతారని అదేవిధంగా కాలానుగుణ మార్పుకు తగినట్టుగా వారిని వారు చైతన్యపరచుకోవాలని సూచించారు. ★



# కమ్యూనిటీ లీడర్ల శిక్షణా కార్యక్రమాలు




సత్తెనపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మల్లెల చిన్నప్ప, గుంటూరు జిల్లా కోఆర్డినేటర్, వేదికపై డా॥ బి. రమణమూర్తి, ప్రోగ్రాం కోఆర్డినేటర్, జి. యశోధర, ట్రైనీ కోఆర్డినేటర్, జె. మంజుల, గుంటూరు సిటి కోఆర్డినేటర్, ఎమ్. వెంకటరమణ, కమ్యూనిటీ మొబిలైజర్ తదితరులు.




దర్శిలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దార్ కె. శివశంకర్, అల్లడి దేవకుమార్, రమణమూర్తి, బడ్జెట్‌వాచ్ ఛైర్మన్ రాజేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు, డిబిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ డి. కోటేశ్వరరావు, కమ్యూనిటీ మొబిలైజర్ జి. నాగమణి సిటీ కోఆర్డినేటర్ ఎమ్. ఆదినారాయణ తదితరులు.




శిక్షణా శిబిరంలో మాట్లాడుతున్న మేతర అజయ్‌బాబు

---

ఎస్.బి.ఐ. చీఫ్ మేనేజర్ యు. వీరదాసు మాట్లాడుతూ అందరు కూడా తమ పిల్లలకు ఉన్నత చదువులు చదివించాలని, చదువు ద్వారా మాత్రమే మన స్థితిగతులు మారతాయని, పైచదువులు చదువుకునేందుకు బ్యాంకు రుణాలు మంజూరు చేస్తున్నాయని, వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వైజ్ ఆర్గనైజేషన్ సభ్యులు, సింగవరపు జ్యోతి, జిల్లా కోఆర్డినేటర్, డా॥ బి. రమణమూర్తి, ప్రోగ్రాం కోఆర్డినేటర్, జి. యశోధర, ట్రైనీ కోఆర్డినేటర్, గోసాల ఝాన్సీరాణి, కమ్యూనిటీ మొబిలైజర్, బలే సురేష్, సిటీ కోఆర్డినేటర్ మరియు 41 మంది కమ్యూనిటీ లీడర్లు పాల్గొన్నారు.




# విద్యా చైతన్య ప్రచారోద్యమం

**75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశం ఇంకా విద్యలో వెనుకబడి ఉందని చెప్పడంలో ఏమాత్రం సంకోచం లేదు. చదువుకోలేని లేదా చదువు మధ్యలో ఆపివేసిన బాల బాలికలు ఉండనే ఉన్నారు.** ఈ స్థితిని అనేకులను వివేకవంతులను చేయుటకు మరియు విద్యయొక్క ప్రాముఖ్యతత వెనుకబడి ఉన్న సామాజిక వర్గాలలో అవగాహన కల్పించుటకు విద్యా చైతన్య ప్రచారోద్యమం డిబిఆర్‌సి ఆధ్వర్యంలో డిబిఆర్‌సి ప్రాంతాలలో నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారోద్యమంలో ముఖ్యంగా వేస్ట్‌పిక్కర్ల నివాసిత ప్రాంతాలలో ప్రచారం అనగా విద్య యొక్క ప్రాముఖ్యత, విద్యావంతులు అవడం ద్వారా వారు పొందే లాభాలు తెలియజేస్తూ కరపత్రాలను అందించడం జరిగింది. నిరక్ష్యరాస్యత అనేది వెనుకబడి ఉండడానికి ఒక మూలకారణం. అది ప్రభుత్వం కల్పిస్తున్న ఎన్నో సదుపాయాల్ని ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. *












# కౌలు రైతుల ప్రచారోద్యమం







డిబిఆర్‌సి పనిచేయుచున్న గ్రామీణ ప్రాంతాలలో పంట సాగుదారుల ప్రచారోద్యమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యంగా కౌలు రైతులు పంట సాగుదారు కార్డులను రిజిష్టర్ చేయించుకోవాలని అలాగే రైతుభరోసా కేంద్రాలలో ఇ-క్రాప్ నమోదు చేయించుకోవడం వ్యవసాయ ఇన్సూరెన్సు పొందవచ్చని అలాగే భూ యజమానులు ఎలాంటి సంకోచం లేకుండా వారి భూమిని కౌలుచేసుకుంటున్న రైతులకు సహకరించాలని తద్వారా రైతులు సి.సి.ఆర్. కార్డులు పొందటానికి వీలు కలుగుతుందని ఈ ఒప్పందం కేవలం పదకొండు నెలలు మాత్రమే ఉంటుంది. అయినప్పటికీ భూ యజమానులు ఒకవేళ వారి యొక్క భూమి ఎవరికైనా అమ్మదలచినా అమ్ముకోవడానికి ఎటువంటి అభ్యంతరం ఉండదని మరియు ఒకవేళ భూ యజమానులు అందుబాటులో లేకపోతే వారిని వీడియోకాల్, వాట్సప్‌యాప్ కాల్ వంటి మాధ్యమాలను ఉపయోగించి యజమాని అంగీకారంతో కార్డులు మంజూరు చేయాలని వివరించడం జరిగింది. ప్రచారం ఆటో ద్వారా కరపత్రాలను పంచడం ద్వారా గ్రామాలలో నిర్వహించడం జరిగింది. డిబిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్లు, కమ్యూనిటీ మొబిలైజర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలలో స్థానిక వ్యవసాయ సంబంధిత అధికారులు, రైతులు భూ యజమానులు పాల్గొనడం జరిగింది.


దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి. - డా॥ బి. ఆర్. అంబేద్కర్



కొర్లమడుగు, దర్శి


ఎమ్.పి.డి.ఒ. ఆఫీసు, సత్తెనపల్లి


సింగ్‌గూడెం, ఏలూరు

# అసంఘటిత రంగ కార్మికులు గుర్తింపు కార్డులు పొందాలి

**– శ్రీమతి గంగాడ సుజాత,** ఒంగోలు నగర మేయర్



**ఒంగోలు నగరంలోని ప్రగతి కాలనీలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు మరియు సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు నగర మేయర్ పాల్గొని డిబిఆర్‌సి సహకారంతో ఈ-శ్రమ్‌లో నమోదు కాబడిన 100 మందికి పైగా కార్మికులకు ఈ-శ్రమ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలపై అణగారిన వర్గాలకు సరైన అవగాహన లేకపోవడం వలన వాటిని వినియోగించుకోలేక పోతున్నారని అన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన మరియు వైఎస్సార్ బీమా పథకాలను కూడా కలిగి ఉండాలని మేయర్ సుజాత సూచించారు. దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ, ప్రస్తుత రోజుల్లో వస్తువులతో పాటు ఇతర జీవులు కూడా ఇన్స్యూరెన్సు చేస్తున్న ఈ కాలంలో సగటు మనిషి ప్రమాదానికి గురైనప్పుడు తన కుటుంబం రోడ్డున పడకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ భీమా కలిగి ఉండాలని తెలిపారు. డిబిఆర్‌సి సిటీ కో-ఆర్డినేటర్ ఎం. ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, ప్రగతి కాలనీ ప్రజలు సుమారు 100 మంది పాల్గొన్నారు. *

---

# వేస్ట్ పిక్కర్లందరూ స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడాలి



**తెనాలి ఎడ్లలింగయ్యకాలనీ లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో దళిత గిరిజన మహిళలకు మరియు వేస్ట్ పిక్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మెప్మా సిటీ మిషన్ మేనేజర్ మాధవరావు పాల్గొని స్వయం సహాయక సంఘాలపై అవగాహన కల్పించి వేస్ట్ పిక్కర్లందరూ స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడాలని సూచించారు. న్యాయవాది కె.సి. బసవయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అణగారిన ప్రజల రాజ్యాంగ హక్కని అందరూ వినియోగించుకోవాలని, తద్వార ఆకలితో అలమటించే స్థితి నుండి అందరూ బయటకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేస్ట్ పిక్కర్ల కో-ఆపరేటివ్ సొసైటి సూపర్‌వైజర్ బి. రమేష్, కమ్యూనిటీ మొబిలైజర్ సాయిచంద్ర, సచివాలయ సిబ్బంది మరియు టీచర్స్ కాలనీ, కఠెవరం కట్ట, ఎడ్లలింగయ్య కాలనీలో నివాసం ఉంటున్న సుమారు 70 మంది వేస్ట్ పిక్కర్స్ పాల్గొన్నారు. *

# ఒంటరి/భర్తచేత వదలివేయబడిన స్త్రీలకు వైఎస్సార్ ఫించను కానుక

**పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ది. 16.06.2022 తేదీన జారీచేసిన జి.ఒ.యం.యస్.నం. 22 ప్రకారం ఒంటరి/భర్తచేత వదలివేయబడిన స్త్రీలకు వైఎస్సార్ పెన్షన్ కానుక పొందడానికి కావలసిన అర్హతా ప్రమాణాలు:**

**ఒంటరి మహిళ: అర్హతా ప్రమాణాలు:**

వివాహం అయివుండి భర్తతో విడిపోయిఉన్న స్త్రీ, అలాగే ఈ ఫించను పథకం మంజూరు అయ్యే తేదీకి తన వయస్సు 35 సం॥లు లేదా అంతకు మించి ఉండాలి. మరియు తన భర్తతో విడిపోయిన కాలం 1 సం॥ ఉండి ఉండాలి లేదా అంతకు మించి ఉండాలి.

**అవివాహిత: అర్హతా ప్రమాణాలు:**

గ్రామీణ ప్రాంతాలలో 30 సం॥లు వయస్సు లేదా అంతకుమించి వయస్సు వున్నవారు, అలాగే పట్టణ ప్రాంతాల్లో 35 సం॥లు లేదా అంతకుమించి వయస్సు వున్నవారు ఈ ఫించను పథకానికి అర్హులు. *

# ఎస్సీ, ఎస్టీ రైతుల కృషి విజ్ఞాన కేంద్రాల సందర్శన

**నూతన వ్యవసాయ పద్ధతులు, ఆధునిక యంత్ర పరికరాల వినియోగం, సేంద్రీయ వ్యవసాయం, ఎరువులు మరియు విత్తనాల ఎంపిక తదితర అంశాలపై ఎస్సీ, ఎస్టీ రైతులకు అవగాహనను పెంచే ఉద్దేశ్యంతో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గుంటూరు, దర్శి, కృషి విజ్ఞాన కేంద్రాల సందర్శన ఏర్పాటు చేయడమైనది.**




**ప్రకాశం జిల్లా: దర్శి లోని కృషి విజ్ఞాన కేంద్రంను ముండ్లమూరు, దర్శి, అద్దంకి, కొరిశపాడు గ్రామాలకు చెందిన 32 మంది సభ్యుల బృందం సందర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కె.వి.కె. డైరక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు వ్యవసాయం పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.** ఏ కాలంలో ఏ మందులు వాడాలి, ఎలాంటి నష్ట నివారణ చర్యలు తీసుకోవాలో వివరంగా తెలిపారు. మరియు వ్యవసాయంలో నైపుణ్యం పై శిక్షణ, విత్తనాల శుద్ధి, వర్మీ కంపోస్టు, అజోల, నాటుకోళ్ళు మేకలు, మినుము, పెసర మొదలైన అంశాలపై శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. తదుపరి 25 మంది ఎస్సీ రైతులకు విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. డిబిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, కమ్యూనిటి మొబిలైజర్ నాగమణి నాయకత్వం వహించారు.

**గుంటూరు:** ఎస్సీ, ఎస్టీ రైతులు, కౌలు రైతులకు సుస్థిర వ్యవసాయ, ప్రకృతి, సేంద్రాయ, ఎరువుల ద్వారా పండించిన పంటలను సాగుచేసి వాటిని ఆహారంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ సైంటిస్ట్, ప్రిన్సిపల్ డా॥ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ ఎమ్. దీప మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు పెరట్లో పెంచుకుని వాటి నుండి సహజంగా వచ్చిన పండ్లు మంచి ఆరోగ్యానికి మేలు చేస్తాయని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై సి.ఆర్. పి. శైలజ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయ రంగంలో ఆర్గానిక్ మందులు వాడడం వల్ల పంటలు పుష్కలంగా దిగుబడి వస్తుందని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందవచ్చని తెలిపారు. కె.వి.కె. ప్రాంగణంలో రైతులకు కిచెన్ గార్డెన్, చేపల పెంపకం, మొక్కలు పెంపకం, వర్మీ కంపోస్టు, నిమ్మ, జామ మొక్కలు పెంచే విధానాన్ని చూపించారు. అనంతరం 15 మంది ఎస్సీ, ఎస్టీ రైతులకు 11 రకాల కూరగాయలు, ఆకుకూరల విత్తనాలను డైరక్టర్ సుబ్రహ్మణ్యం, సైంటిస్టు దీప గారి చేతులమీదగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సీ జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మరియు డిబిఆర్‌సి మహిళా కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**పశ్చిమ గోదావరి జిల్లా:** పెదవేగి మరియు పెదపాడు మండలాల్లోని ఎస్సీ, ఎస్టీ రైతులు కృషి విజ్ఞాన కేంద్రం సందర్శించడం జరిగింది. ఉద్యానవన శాస్త్రవేత్త విజయనిర్మల మాట్లాడుతూ మేకలు, గొర్రెల పెంపకం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం పొందవచ్చని తద్వారా రైతులు వ్యవసాయంతో పాటుగా వీటిని కూడా పెంచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ప్రసాద్ రెడ్డి గారు చేపల పెంపకం గురించి వివరించడం జరిగింది. వచ్చిన వారిలో 8 మంది గొర్రెల కోసం, 4 మంది కోళ్ల కోసం (ఉచితంగా) దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి డిబిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ యస్. జ్యోతి, సిటీ కోఆర్డినేటర్ జి. ఝాన్సీ ఆధ్వర్యంలో 25 మంది రైతులు పాల్గొన్నారు. *




కె.వి.కె., వెంకటరామన్నగూడెం, ఏలూరు

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్
# ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ (సబ్‌ప్లాన్) 2022-2023 పై విశ్లేషణ

**2022-23** వ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు బుగ్గన రాజేంద్రప్రసాద్ రెడ్డి మార్చి 11, 2022న గౌరవ సభ ముందు ప్రతిపాదించారు. ఈ సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా, ఆరోగ్య, గ్రామీణ, పట్టణ, సాంస్కృతిక, సాంఘిక, సాంకేతిక రంగాల అభివృద్ధికై బడ్జెట్‌ను ప్రతిపాదించారు. వేల సంవత్సరాలుగా సామాజిక, ఆర్థిక, రాజకీయ అణచివేతకు గురవుతున్న కులాలు మరియు తెగల అభివృద్ధి కోసం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం 2013 ప్రకారం ఆయా వర్గాల జనాభా నిష్పత్తి ప్రకారం అనగా ఎస్సీలకు 17.3%, ఎస్టీలకు 5.53% నిధులు బడ్జెట్‌లో కేటాయిస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రాధాన్యతలు ఏ విధంగా ఉన్నాయో అనే అంశంపై విశ్లేషణ.


**2021-22 / 2022-23 సంగిల రాష్ట్ర వార్షిక బడ్జెట్ మరియు ఎస్సీ/ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వివరములు (కోట్లలో)**

| | 2021-22 బడ్జెట్ అంచనా | 2022-23 బడ్జెట్ అంచనా | పెరుగుదల | శాతం |
|---|---|---|---|---|
| రాష్ట్ర వార్షిక బడ్జెట్ | 2,29,779.27 | 2,56,256.56 | 26,477.29 | 11.52 |
| మొత్తం అభివృద్ధి నిధి | 1,26,297 | 1,52,439 | 26,142 | 20.69 |
| ఎస్సీ కంపోనెంట్ (సబ్ ప్లాన్) | 17, 403.13 (13.8%) | 18,518.00 (12.1%) | 1,114.87 | 6.02 |
| ఎస్టీ కంపోనెంట్ (సబ్ ప్లాన్) | 6,131.24 (4.9%) | 6,144.20 (4.00%) | 12.96 | 0.21 |




2022-23 లో ఎస్సీ కాంపోనెంట్ కేటాయింపులలో వివిధ శాఖల వాటా

2022-23 లో ఎస్టీ కాంపోనెంట్ కేటాయింపులలో వివిధ శాఖల వాటా




**నోట్:** ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్‌గా పేర్కొంటున్నారు.


కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

## రాష్ట్ర వార్షిక బడ్జెట్ (2020-23) ప్రకారం ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ బడ్జెట్ ద్వారా నిధులు పొంది ఎస్సీ/ఎస్టీ కార్పొరేషన్ ద్వారా అమలుఅవుతున్న వివిధ పథకాలు, కేటాయింపుల వివరాలు (రూ. కోట్లలో)

| శాఖ | పథకం పేరు | 2022-23 బడ్జెట్ అంచనా (రూ. కోట్లలో) | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | బడ్జెట్ కేటాయింపు (మొత్తం) | ఎస్సీ కాంపోనెంట్ | | ఎస్టీ కాంపోనెంట్ | | మొత్తం శాతం |
| | | | కేటాయింపు | శాతం | కేటాయింపు | శాతం | |
| 1 | వైఎస్సార్ చేయూత | 4,235.95 | 1,017.14 | 24.01 | 251.07 | 5.92 | 29.93 |
| 2 | వైఎస్సార్ వాహనమిత్ర | 260.00 | 64.66 | 24.86 | 10.52 | 4.04 | 28.91 |
| 3 | అమ్మఒడి | 6,500.00 | 1,284.37 | 19.75 | 416.43 | 6.40 | 26.16 |
| 4 | వైఎస్సార్ ఆసరా | 6,400.00 | 1,288.06 | 20.12 | 174.00 | 2.71 | 22.84 |
| 5 | జగనన్న వసతి దీవెన | 2,083.32 | 247.79 | 11.89 | 150.75 | 7.23 | 19.13 |
| 6 | వైఎస్సార్ విద్యా దీవెన | 2,500.00 | 218.74 | 8.74 | 148.39 | 5.93 | 14.68 |
| 7 | వైఎస్సార్ జగనన్న చేదోడు | 300.00 | 23.08 | 7.69 | 2.12 | 0.70 | 8.4 |
| 8 | వైఎస్సార్ నేతన్ననేస్తం | 199.99 | 2.07 | 1.03 | 0.65 | 0.32 | 1.36 |
| 9 | వైఎస్సార్ మత్స్యకార భరోసా | 120.49 | 0.75 | 0.62 | 0.38 | 0.31 | 0.93 |
| 10 | ఇతరములు | --- | -- | 12.30 | -- | 1.50 | -- |
| **మొత్తం** | | **22,599.75** | **4,158.96** | **18.40** | **1155.81** | **5.11** | **23.51** |

- వైఎస్సార్ చేయూతకి 2022-23 సంవత్సరానికి గాను ప్రభుత్వం కేటాయించిన రూ.4235.95 కోట్లలో 24.01 శాతం ఎస్సీ మరియు 5.92 శాతం ఎస్టీ కారోరేషన్ నిధులు కేటాయించారు. మొత్తం కేటాయింపులో ఇది దాదాపు 30 శాతం.
- 2022-23 ఆర్థిక సం.రానికి రూ.260 కోట్లు వైఎస్సార్ వాహన మిత్రకు కేటాయించగా అందులో ఎస్సీ (రూ.64.66 కోట్లు), ఎస్టీ (రూ.10.52 కోట్లు) కార్పోరేషన్ నుంచి 28.91 శాతం కేటాయించారు.
- 2022-23వ సంవత్సరానికి అమ్మఒడి పథకానికి కేటాయించిన రూ. 6500 కోట్లలో రూ.1,284.37 కోట్లు ఎస్సీమరియు రూ. 416.43 కోట్లు ఎస్టీ కార్పోరేషన్ నుంచి కేటాయించారు.అయితే 2020-21 సం.రానికి వరుసగా రూ.1,219.11 కోట్లు మరియు రూ. 395.27 కోట్లు ఖర్చు చేశారు. కానీ గతేడాది మాత్రం కేటాయింపే లేకపోవటం ఆశ్చర్యకరమైన విషయమే.
- వైఎస్సార్ ఆసరా పథకానికి ఈ సంవత్సరం 6,500 కోట్లు కేటాయించగా అందులో రూ.1,288.06 కోట్లు ఎస్సీ, రూ. 174కోట్లు ఎస్టీ కార్పోరేషన్ నుంచి కేటాయించారు. గత రెండేళ్ళలో వైఎస్సార్ ఆసరా పథకానికి ఖర్చుకూడా దాదాపు అంతే ఉంది.
- జగనన్న విద్యాదీవెనకు గతేడాది ఎస్సీ కార్పోరేషన్ నుంచి రూ. 370.47 కోట్లు ఖర్చుచేయగా, ఈ సంవత్సరం అది రూ. 218.74 కోట్లకు తగ్గడం గమనార్హమే. అయితే ఎస్టీ కార్పోరేషన్ కింద ఈ పథకానికి గత సంవత్సరం రూ. 29.59 కోట్లు ఖర్చుచేయగా ఈ సంవత్సరం అదనంగా రూ.119 కోట్లు పెంచి మొత్తం రూ.148.39 కోట్లు కేటాయించటం ఆశ్చర్యకరమైందే.
- జగనన్న వసతీదీవెనకు గతేడాది ఎస్సీ కార్పోరేషన్ నుంచి రూ.198.35 కోట్లు ఖర్చుచేయగా ఈ సం.రం అది రూ.247.79 కోట్లకు పెరిగింది.అదే గిరిజన కార్పోరేషన్ గత సం.రం రూ.31.55 కోట్లు ఖర్చుచేయగా ఈ సంవత్సరం అమాంతం రూ.150.75 కోట్లకు పెరగటం గమనార్హం.
- నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా రెండింటికీ ఒక్కో శాతం నిధులు కేటాయించారు. *

# అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

ప్రకాశం జిల్లా కలెక్టర్, ఎ.ఎస్. దినేష్‌కుమార్, ఐ.ఎ.ఎస్.






**డా. బి.ఆర్. అంబేద్కర్ 131వ జయంతి సందర్భంగా డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్ అరుదైన ఫొటోలతో కూడిన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు.**

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన దినేష్‌కుమార్ మాట్లడుతూ దేశంలో ప్రతి ఒక్కరికీ అంబేద్కర్ స్ఫూర్తిదాయకం అని, అందరూ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఎగ్జిబిషన్ ద్వారా అమూల్యమైన బాబాసాహెబ్ అంబేద్కర్ స్మృతులను గుర్తుచేసుకునే అవకాశం కల్పించారంటూ ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసిన దళిత బహుజన రిసోర్స్ సెంటర్ నిర్వాహకులను కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో అందరూ స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడాలని ఆయన సూచించారు. అంబేద్కర్ జీవిత చరిత్రను అందరూ అధ్యయనం చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డీఈవో బెజ్జం విజయ్ భాస్కర్ మాట్లాడుతూ సార్వత్రిక విద్య కోసం అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. రమణమూర్తి జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మరియు సిటీ కోఆర్డినేటర్ యం.ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## గుంటూరు

డిబిఆర్‌సి ఆధ్వర్యంలో అంబేద్కర్ సంకల్పాన్ని అట్టడుగు వర్గాల ప్రజలకు తెలియజేసి వారిని చైతన్యవంతం చేయాలనే లక్ష్యంతో అంబేద్కర్ సంకల్ప ప్రచార యాత్రను చేపట్టడం జరిగింది. ఈ యాత్రలో భాగంగా గుంటూరు జిల్లాలోని సంతోష్ నగర్, నాయుడుపేట డంపింగ్ యార్డు, ఆత్మకూరు, పెద్దవడ్లపూడి మరియు ఇప్పటం తదితర ప్రాంతాలలో గ్రామ సభలు ఏర్పాటుచేసి వేస్ట్ పిక్కర్లకు డాక్టర్ అంబేద్కర్ గారి జీవిత చరిత్రను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం సిటీ కోఆర్డినేటర్ మంజుల, కమ్యూనిటీ కోఆర్డినేటర్ రవితేజ మరియు రమేష్ లచే సంయుక్తంగా నిర్వహించారు. *




అంబేద్కర్ సంకల్ప ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా


వినయం, శీలం లేని విద్యావంతుడు మృగం కంటే ప్రమాదకరం. - డా|| బి.ఆర్. అంబేద్కర్

# జిల్లాస్థాయి బడ్జెట్ సమావేశాలు

Budget watch




**ఏలూరు లోని లేడీస్‌క్లబ్ నందు 24.03.2022న నిర్వహించిన దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్ 2022-23 పై విశ్లేషణ సభ నిర్వహించారు.** ఈ సమావేశంలో పాల్గొన్న జాతీయ దళిత హక్కుల సంఘం ప్రతినిధి శ్రీమతి మణిసింగ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని జిల్లా స్థాయిలో అమలు చేయడానికి కమిటీల ను ఏర్పాటుచేసి ప్రతి 2 నెలలకు ఒకసారి సమీక్షా సమావేశాలను నిర్వహించాలని నిర్దేశిస్తున్న చట్టంలోని సెక్షన్ 22 (1) ప్రకారం విడుదల చేసిన జి.ఒ.యం.యస్.నం. 34 ప్రకారం అమలు చేయాలని కోరారు. సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై సామాజిక తనిఖీ నిర్వహించి ఆయా నిధుల ద్వారా అభివృద్ధి చెందిన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు, వ్యక్తుల నివాస ప్రాంతాలపై ప్రత్యేక నివేదికను రూపొందించాలని అన్నారు.

సబ్ ప్లాన్ చట్టానికి 2023కు కాల పరిమితి ముగియనున్నది, కావున ఈ కాలపరిమితిని తొలగించాలన్నారు. ప్రైవేటు యూనివర్సిటీలలో ఇంజనీరింగ్ మరియు ఇతర ప్రొఫెషనల్ కోర్సులలో కన్వీనర్ కోటాను తీసుకువచ్చినందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేశారు. అదేవిధంగా ప్రైవేటు యూనివర్సిటీలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్ల భర్తీలో కన్వీనర్ కోటా అమలుచేసి ఆయాచోట్ల అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇవ్వాలని అన్నారు. *

---



**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ప్రకాశం జిల్లా సమావేశం 26.03.2022న మల్లం లింగయ్య భవన్ నందు నిర్వహించడం జరిగింది.** దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా వచ్చినటువంటి హక్కులు, అవకాశాలను సాధించుకోవడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని, ప్రభుత్వం ద్వారా వస్తున్న సంక్షేమ, అభివృద్ధి, రక్షణ చట్టాలను సక్రమంగా అమలు అయ్యేవిధంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తలను చైతన్యపరచవలసిన బాధ్యత మనందరిపైనా ఉందని, అప్పుడు మాత్రమే అంబేద్కర్ ఆశించిన ఆశయాలు సాధించుకోవడానికి సాధ్యమవుతుందని, ఆ దిశగా దళిత గిరిజనులు, సంఘాలు, సంస్థలు కృషి చేయాలని వారన్నారు.

జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, అవమానాలు కేసులు నమోదు చేసిన తరువాత 41వ నోటీసు ఇచ్చి పోలీస్ స్టేషన్ బెయిల్ ఇవ్వడం చాలా విచారకరమని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జరగకుండా ముందుగా పిఒఎ- అనగా ముందుగా దాడులు జరుగకుండా చూడడం ఈ చట్టం ఉద్దేశ్యమని, ఇప్పటికీ గ్రామాల్లో దళిత గిరిజనులకు శ్మశాన స్థలం లేక చనిపోయిన వారిని కృష్ణానది ఒడ్డున పూడ్చిపెట్టడం బాధాకరమని, వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. *




## సబ్‌ప్లాన్ నిధులను సక్రమంగా వినియోగించుకుని యస్సీ, యస్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- దుర్గాప్రసాద్, కె.వి.కె. డైరక్టర్

రాష్ట్రంలో యస్సీ, యస్టీల అభివృద్ధి కొరకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపప్రణాళికను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని కె.వి.కె. డైరక్టర్ డా॥ దుర్గాప్రసాద్ తెలిపారు.

డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన కార్యక్రమంలో, ఉప ప్రణాళికలో భాగంగా దర్శి కెవికెలో ఏర్పాటుచేసిన యస్సీ రైతుల అవగాహనా కార్యక్రమంలో సుమారు 20 గ్రామాల నుండి రైతులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో వ్యాపార ఔత్సాహితులకు ఉపప్రణాళికలో భాగంగా పిండిమరలను మరియు నూడిల్స్ తయారీ యంత్రాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మరియు కమ్యూనిటీ మొబలైజర్ జి. నాగమణి గారు నిర్వహించారు. *

ప్రపంచంలో రోజురోజుకీ పెరుగుతున్న కాలుష్యం వల్ల, పోషకాహార లోపం వల్ల మానవుడు అనేక అనారోగ్యాల బారిన పడుతున్నాడు.



## కిచెన్ గార్డెన్‌లో పండించిన పంటలతో అందరికీ ఆరోగ్యం



కోవిడ్ మహమ్మారి కాలంలో ఈ సమస్యను అర్థంచేసుకున్న డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ గారు దీనికి పరిష్కారంగా పెరటి తోటల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ప్రతి ఒక్కరూ సాధ్యమైన మేరకు తమ ఇంటి ఆవరణలో పండించిన కూరగాయలు తినాలని, దాని వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా డిబిఆర్‌సి పనిచేస్తున్న ప్రాంతాలు 4 జిల్లాల్లో, ఒక్కో జిల్లాలో 1000 కుటుంబాలు, ఒక్కో కుటుంబంలో 13 రకాల విత్తనాలను ఉచితంగా ఇవ్వడం జరిగింది. *



నేను... నా దేశం... ఈ రెంటిలో... నా దేశమే ముఖ్యమైనది. - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# ప్రత్యామ్నాయ ఉపాధితోనే ఆర్థికాభివృద్ధి

- వి. మధుసూధనరావు,
డిప్యూటి డైరక్టర్, సాంఘిక సంక్షేమశాఖ




**ప్రత్యామ్నాయ ఉపాధితో వేస్ట్ పిక్కర్ల ఆర్థికాభివృద్ధి సాధ్యమని పశ్చిమ గోదావరి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ వి. మధుసూధనరావు విశ్లేషించారు. చెత్త సేకరించి జీవనం సాగిస్తున్న వేస్ట్ పిక్కర్ల జీవితంలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్న డిబిఆర్‌సిని సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటి డైరక్టర్ మధుసూధనరావు అభినందించారు.**

పశ్చిమ గోదావరి జిల్లా, ఇందిరమ్మ కాలనీ లో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో వేస్ట్ పిక్కర్లకు 3 చక్రాల బల్లబండ్లు పంపిణీ సోషల్ వెల్ఫేర్ డిప్యూటి డైరక్టర్ మధుసూధనరావు గారి చేతులమీదుగా పంపిణీ చేశారు. ప్రత్యమ్నాయ ఉపాధిలో భాగంగా చెత్త ఏరుకునే పని నుండి వేరుపడి బల్లబండ్లుతో కిరాయి, వ్యాపారం చేసుకుని అభివృద్ధి చెందాలనేదే డిబిఆర్‌సి ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు. డిబిఆర్‌సి సిటీ కోఆర్డినేటర్ బలే సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జగదీశ్, సచివాలయం సిబ్బంది, డిబిఆర్‌సి జిల్లా ప్రతినిధులు ఎస్. జ్యోతి, జి. ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. ✶

# పుట్టగొడుగుల పెంపకంతో ఆర్థికాభివృద్ధి





**సమాజంలో గుర్తింపులేక, ఆదరణ లేక తినడానికి ఆహారం, ఉండడానికి సరైన నివాసం లేకుండా అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటున్న వేస్ట్ పిక్కర్లు తమ జీవనాధారమైన చెత్త ఏరుకోవడంతోపాటు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలైన పట్టు పురుగుల పెంపకం, కోళ్ళ పరిశ్రమ, వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ, తేనెటీగల పెంపకం మొదలైన పద్ధతుల్ని పాటించడం వల్ల ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చుని గుంటూరు కృషి విజ్ఞాన కేంద్రం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వి. సుబ్రహ్మణ్యాం వివరించారు.**

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం ఇప్పటంలో నివసిస్తున్న వేస్ట్ పిక్కర్ కుటుంబాలకు డిబిఆర్‌సి, కెవికె వారి సహకారంతో మరియు ఆత్మ ప్రోద్భలంతో వారం రోజులపాటు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 20 మంది శిక్షణను పూర్తిచేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సుబ్బారావు, పిడి, ఆత్మ; డా॥ఎమ్. గంగాదేవి, సైంటిస్ట్, కెవికె; రమణమూర్తి, ప్రోగ్రాం కోఆర్డినేటర్, వి. రవితేజ తదితరులు పాల్గొన్నారు. ✶

యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్స్ సహకారంతో కేంద్ర గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ భారతదేశంలో సుస్థిర, సమ్మిళత నగరాల పైలట్ ప్రాజక్టును చేపట్టింది. దీనిలో భాగంగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్ పట్టణ పారిశుధ్య కార్యక్రమంలో కీలకపాత్ర పోషిస్తున్న క్షేత్రస్థాయి పారిశుధ్య కార్మికుల సామర్థ్యాల పెంపుదల కోసం తొలిదశలో భోపాల్, గుంటూరు, జైపూర్, మైసూర్, విజయవాడలను ఎంపిక చేయడమైనది. గుంటూరు మరియు విజయవాడ నగరాలలో ఈ వర్క్‌షాప్ నిర్వహణ బాధ్యతను డిబిఆర్‌సికి అప్పగించడమైనది. దీనిలో భాగంగా విజయవాడలో జూన్ 14 నుండి 16 వరకు మరియు గుంటూరులో జూర్ 16 నుండి 30 వరకు పారిశుధ్య కార్మికులకు ఈ క్రింది మాడ్యుల్స్‌పై శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది.

# పారిశుధ్య కార్మికుల సామర్థ్యాల పెంపుదలపై నిర్వహించిన వర్క్‌షాప్ నివేదిక

- పారిశుధ్య కార్మికుల కొరకు రూపొందించబడిన సామాజిక భద్రతా పథకాలపై అవగాహన
- నాయకత్వ లక్షణాలపై శిక్షణ
- వృత్తిపరమైన ఆరోగ్య మరియు భద్రతాపరమైన అంశాలు





**శిక్షణ** కార్యక్రమాన్ని ప్రారంభించిన అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ సమాజంలో పారిశుధ్య కార్మికుల పాత్ర చాలా ముఖ్యమైనదని, కానీ వారికి చెందాల్సిన హక్కులు అందడంలేదని తెలిపారు. వర్క్‌షాప్ కోఆర్డినేటర్ డా. ఎన్. ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, తమ హక్కులను పొందాలంటే అందరూ ఒక సంఘంగా ఏర్పడి తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళడం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు.

ప్రోగ్రాం మేనేజర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ క్షేత్రస్థాయి కార్యనిర్వహకులు వృత్తిపరమైన ఆరోగ్యము మరియు భద్రత కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి తెలుపుతూ అందరూ పనిచేసే సమయంలో తప్పనిసరిగా చేతికి గ్లౌజులు, కాళ్ళకి బూట్లు వేసుకుని పనిచేయాలని సూచించారు.

డా. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయి కార్యనిర్వహకులు యొక్క సామాజిక భద్రతా నిబంధనలు మరియు పథకాలను గూర్చి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పొందడం ద్వారా ప్రతి కుటుంబానికి అవసరమైన కనీస అవసరాలు పొందచ్చని తెలిపారు. గుంటూరులో జరిగిన శిక్షణా కార్యక్రమంలో NIUA ప్రతినిధి కౌస్తుబ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. రమణమూర్తి కోఆపరేటివ్ సూపర్వైజర్ బి. రమేష్, సిటీ కోఆర్డినేటర్ మంజుల తదితరులు పాల్గొన్నారు. *



పారిశుధ్య కార్మికులకు రక్షణ పరికరాలు అందిస్తున్న డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్, NIUA ప్రతినిధి కౌస్తుబ్, డా. ఎన్. ప్రవీణ్‌కుమార్

# అణగారిన వర్గాల పిల్లలకు బాసటగా బాలల విజ్ఞాన కేంద్రాలు

**ఉద్దేశ్యము:**

ప్రభుత్వ లెక్కల్లో ఎక్కడా నమోదు కాబడనటువంటి కుటుంబాలకు చెందిన పిల్లలు, ముఖ్యంగా చెత్త ఏరుకునే కుటుంబాలు, ఎలుకలు పట్టేవారు, చేపలు పట్టేవారు, రోజువారీ పనులు చేసేవారు, మురికి వాడలలో నివసించేవారు, రైల్వే ట్రాక్‌ల ప్రక్కన ఉండేవారు, ఎత్తైన కొండ ప్రాంతాలలో ఉండేవారు, చెరువుగట్ల మీద, శ్మశాన ప్రాంతాలలో నివసించేవారి కుటుంబాలకు చెందిన బడి ముఖం చూడని లేదా బడి మానేసి లేదా చదువు మధ్యలోనే ఆపేసి, వారి తల్లిదండ్రులతో పాటు వారు చేసే పనిలో నిమగ్నం అయిఉంటారో, వారిని తిరిగి బడిలో చేర్పించి, విద్య అందించడం ద్వారా వీరి భవిష్యత్తుకు బాటలు వేయడం. వీరికి ఎటువంటి ప్రభుత్వ గుర్తింపు కార్డు లేనందువల్ల ప్రభుత్వం అందిస్తున్న ఏఒక్క సామాజిక, ఆరోగ్య భద్రతా పథకాలు అందటం లేదు. మరియు వీరు చేసే వృత్తుల వలన సమాజం వీరిని దగ్గరికి రానివ్వడం లేదు. సామాజికంగా, ఆర్థికంగా వీరు అట్టడుగు స్థాయిలో ఉండడం వలన వీరి పిల్లలు చదువుకోవడానికి అవకాశాలు అత్యల్పం. దీనివలన వీరికి కనీస ప్రాథమిక విద్య అందటంలేదు.



ఇటువంటి ప్రాంతాలను గుర్తించిన డిబిఆర్‌సి బాలలను బడిబాట పట్టించడానికి బాలల విజ్ఞాన కేంద్రాలను ప్రారంభించారు. రోజులో రెండు గంటల చొప్పున, వారంలో ఆరు రోజులపాటు ఈ సెంటర్స్‌ని నిర్వహిస్తున్నారు. ఈ విజ్ఞాన కేంద్రాలలో లో పిల్లలకు చదువు భారం కాకుండా, ఒక పనిలా కాకుండా ఉల్లాసకరమైన మరియు ఆనందకరమైన వాతావరణంలో నేర్చుకోవడం వల్ల వీరికి చదువు పట్ల ఇష్టం ఏర్పడి బడిబాట పట్టడానికి ముందుకొస్తున్నారు. *



## విజ్ఞాన కేంద్రాలలో నిర్వహించే వివిధ కార్యక్రమాలు

- చదవటం మరియు వ్రాయడం
- ఆటలు
- పాటలు / నృత్యం
- జీవన నైపుణ్యాలు
- మంచి అలవాట్లు
- హోమ్‌వర్క్ పూర్తిచేయడానికి సహాయం చేయడం
- యివే కాకుండా యింకొంత సమయం చదువుపట్ల ఆసక్తిని కలిగించే వీడియోలు చూపించడానికి, క్విజ్, పిక్నిక్స్ మరియు ఎగ్జిబిషన్‌కి తీసుకు వెళ్ళడం, తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది.




# గురుకుల పాఠశాల విద్యార్థినుల విద్యాభివృద్ధికి డిబిఆర్‌సి సిఫార్సులను ఆమోదించిన సాంఘిక సంక్షేమశాఖ

**ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల్లో 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినుల నైపుణ్యాలను మరియు వారి భవిష్యత్ లక్ష్యాలను అర్థంచేసుకోవడం కోసం డిబిఆర్‌సి డిసెంబర్ 2021 నుండి జనవరి 8, 2022 వరకు అధ్యయనం చేసింది. ఈ అధ్యయనం ఆనాటి సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరి శ్రీమతి కె. సునీత ఐ.ఎ.ఎస్. గారి సహకారంతో అప్పటి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాల యాల కార్యదర్శి శ్రీ హర్షవర్ధన్, ఐ.ఎ.ఎస్, మరియు ఇతర అధికారుల సహకారంతో నిర్వహించారు.**

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం, గుంటూరు, కృష్ణా మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలోని 10 కళాశాలల్లో చదువుతున్న విద్యార్థినులు, ప్రిన్సిపల్స్, లెక్చరర్స్‌తో మరియు ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న విద్యార్థినులు, వారి తల్లిదండ్రులతో చర్చించి నివేదకను రూపొందించడమైనది.

ఈ అధ్యయనంలో ప్రధానంగా విద్యార్థినుల యొక్క కుటుంబ నేపథ్యం, తల్లిదండ్రుల ఆలోచనలు, ఆశలు, గురుకుల పాఠశాలలు అందిస్తున్న విద్యా సౌకర్యాలు, విద్యార్థినుల నైపుణ్యాలు, ఇంటర్మీడియట్ పూర్తి అయిన తరువాత వారి భవిష్యత్ ప్రణాళికలు, వారికి అందుబాటులో వున్న అవకాశాల గురించి చర్చించి నివేదికను రూపొందించడమైనది. ఈ నివేదికను అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ గంధం చంద్రుడు ఐ.ఎ.ఎస్., గారికి సమర్పించడం జరిగింది. దీనిపై స్పందించిన గంధం చంద్రుడు నివేదికపై చర్చించడం కోసం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల కార్యదర్శి ద్వారా వివిధ జిల్లాల కోఆర్డినేటర్లు, ప్రధానోపాధ్యాయులు, లెక్చరర్లుకు సమావేశాన్ని ఏర్పాటుచేసి, దానిలో డిబిఆర్‌సి బృందానికి ఆ నివేదికను ప్రెజంట్ చేయమని ఆహ్వానించారు.

తాడేపల్లిలోని ఎస్సీ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ గంధం చంద్రుడు ఐ.ఎ.ఎస్., పావనమూర్తి, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల కార్యదర్శి, ఎస్. సంజీవరావు, జిల్లాల కోఆర్డినేటర్లు, ప్రధానోపాధ్యాయులు, లెక్చరర్ల సమక్షంలో డిబిఆర్‌సి బృందం తమ పరిశోధనా అంశాలపై ప్రజెటేషన్ చేయడం జరిగింది.

అధికారులందరూ అధ్యయనంలో వచ్చిన అంశాలతో ఏకీభవించగా సిఫార్సుల అమలు కొరకు తగు కార్యాచరణ రూపొందించాలని గంధం చంద్రుడు గారు గురుకుల కార్యదర్శి పావనమూర్తి గారిని ఆదేశించారు. డిబిఆర్‌సి రీసెర్చ్ టీం సభ్యులు అల్లడి దేవకుమార్, డా. ఎన్. ప్రవీణ్‌కుమార్, సి.హెచ్. శామ్యూల్ అనిల్‌కుమార్, డా. రమణమూర్తి, మరియు జి.వి. రమణ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**అధ్యయనంలో వచ్చిన అంశాలకు సంబంధించిన సిఫార్సులు:**

1. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలలో (APSWREIS) చేరిన చాలామంది విద్యార్థులు ప్రాథమిక విద్యను తెలుగు మాధ్యమంలో అభ్యసించినందున ఇంగ్లీషు బ్రిడ్జి కోర్సు అత్యంత అవసరమని, వారి భాషా నైపుణ్యాలను మెరుగుపరచడానికి ప్రస్తుత ప్రయత్నాలు ఆశించిన ఫలితాలను ఇవ్వనందున మెరుగైన ప్రయత్నాలు చేయాలి.
2. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (APSWREIS) ప్రస్తుతం ఇంటర్మీడియట్ వరకు అందిస్తున్న విద్యను గ్రాడ్యుయేషన్ స్థాయి వరకు పొడిగించాలి.
3. ఇంటర్మీడియట్ లోనే విద్యార్థినులకు కెరీర్ పై స్పష్టమైన అవగాహన కల్పించాలి.
4. బాలికల విద్య యొక్క ప్రాముఖ్యత గురించి తల్లిదండ్రులలో అవగాహన పెంచడానికి, అంకితభావం గల ఒక వ్యక్తిని నియమించి తల్లిదండ్రులకు, విద్యా సంస్థలకు మధ్య వారధిగా పనిచేసేలా కృషి చేయాలి.

5. ఇంటర్మీడియట్ తర్వాత వెంటనే ఉద్యోగంలో చేరాలనుకునే విద్యార్థినుల అవసరాలను తీర్చడానికి వృత్తి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించాల్సిన అవసరం ఉంది.

6. ప్రతి తరగతిలో విద్యార్థుల సంఖ్యను నిర్ణీత పరిమితికన్నా ఎక్కువ కాకుండా చూడాలి.

7. గురుకుల విద్యాసంస్థలు అవి పనిచేస్తున్న సమీప గ్రామాల్లో అడ్మిషన్స్ ప్రక్రియ మరియు అందిస్తున్న సేవలు గురించి ప్రచారాన్ని నిర్వహించాలి.

8. తరగతి గదులలో ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ పరికరాలను ఎక్కువగా ఉపయోగించాలి.

9. విద్యార్థినులకు క్రీడలు మరియు ఇతర సాంస్కృతిక కళారూపాలు వంటి పాఠ్యేతర కార్యకలాపాలను కూడా ప్రోత్సహించాలి.

10. గురుకుల విద్యాసంస్థలు విద్య నాణ్యతను మెరుగుపరచడానికి ప్రతి విద్యా సంవత్సరంలో విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పనితీరును అంచనా వేయడానికి అవకాశం ఇవ్వాలి.

11. ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రోత్సాహకాలను అందించడం వల్ల వారు సమర్థవంతంగా పనిచేసి మెరుగైన విద్యాప్రమాణాలకై తోడ్పడతారు.

12. విద్యాసంస్థలను మెరుగుపరచడం కొరకు విశ్రాంత అధ్యాపకులతో మాట్లాడి సలహాలను తీసుకోవడం మంచిది.

13. గురుకుల విద్యాలయాల్లో విద్యనభ్యసించి ప్రస్తుతం సమాజంలో వివిధ రంగాల్లో ఉన్నత స్థితిలో వున్నవారిని కళాశాలకు ఆహ్వానించి వారితో, పిల్లలతో మాట్లాడించి ఆత్మవిశ్వాసం పెంపొందేలా కృషి చేయాలి.

14. విద్యార్థులు వారు చదువుకోవడానికి ఇష్టపడే గ్రూపుల్లో దేన్నయినా ఎంచుకునే అవకాశాన్ని వారికే ఇవ్వాలి.

15. కొత్త విధానాలను రూపొందించేటప్పుడు ఉపాధ్యాయుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలి.

16. ఉపాధ్యాయులను తరచూ బదిలీలు చేయడం వల్ల స్థిరత్వం లేక వారు అనుకున్నంత మేర తమ విధిని నిర్వర్తించలేకపోతున్నారు. కాబట్టి దీన్ని నియంత్రించాలి. *



**సామంతపూడి,** దర్శి

## ప్రతి నెలా 30వ తేదీన పౌర హక్కుల దినం

**– రవిశంకర్,** తహశీల్దార్

ప్రకాశం జిల్లా దర్శి మండలం సామంతపూడి యానాది కాలనీలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దర్శి తహశీల్దర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెలా 30వ తేదీన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు, అదేవిధంగా ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని వినియోగించుకునేందుకు, తమ హక్కులపై అవగాహన పెంచుకునేందుకు ఈ సదస్సులు తోడ్పడతాయని వివరించారు. డిబిఆర్సి ప్రతినిధి నామగణి మాట్లాడుతూ ఈ కాలనీలో సరైన మంచినీటి వసతి లేక సుదూర ప్రాంతం నుండి తెప్పించుకోవల్సిన పరిస్థితి ఉందని, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు వినియోగించైనా మంచి నీటి వసతి కల్పించాలని మరియు సైడ్ కాలువలు సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. **ఈ కార్యక్రమంలో శోభన్‌బాబు, ఎమ్‌పిడిఒ; దీనబాబు, డిఇఇ, హౌసింగ్; కాకర్ల రఘురామయ్య, ఎమ్ఇఒ; రాంబాబు, ఏఎస్ఐ; వేరాంబి, విఆర్ఒ; రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి; ప్రేమ్‌కుమార్, దళిత నేత; కె. మార్కు, రాష్ట్ర దళిత సేన సభ్యులు; సచివాలయ సిబ్బంది మరియు స్థానిక యానాది కాలనీ ప్రజలు పాల్గొన్నారు.** *



సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల్లోని విద్యార్థినుల విద్యాభివృద్ధిపై డిబిఆర్‌సి చేసిన అధ్యయనం
మరియు సిఫార్సులపై చర్చించేందుకు తాడేపల్లిలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న
శ్రీ గంధం చంద్రుడు, ఐ.ఎ.ఎస్., ప్రిన్సిపల్ సెక్రటరీ, సాంఘిక సంక్షేమ శాఖ
ఆర్. పావనమూర్తి, సెక్రటరి, సంజీవరావు, డిప్యూటి సెక్రటరీ, APSWREIS
అల్లడి దేవకుమార్, డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి
మరియు వివిధ జిల్లాల కోఆర్డినేటర్లు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు.




గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో దళిత గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన
ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంపై అవగాహన మరియు ప్రజాసమీక్షా సమావేశం లో ప్రసంగిస్తున్న
శ్రీ మారుమూడి విక్టర్ ప్రసాద్, ఛైర్‌పర్సన్, ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్, వేదికపై కమీషన్ సభ్యులు కె. బసవరావు,
పుల్లారావు, డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయకుమార్, మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్,
డిబిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. చిట్టిబాబు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి టి. కృష్ణమోహన్ తదితరులు

DBRC Dalit Bahujan Resource Centre

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్**

డోర్.నం. 4-16-25/6, బండ్లమూడి కాంప్లెక్స్, 4వ లైను, భారత్‌పేట, అమరావతి రోడ్, గుంటూరు-522 002.